# తోలుబొమ్మ

నన్ను తోలుబొమ్మలా ఆడిస్తున్నదెవరు?
దేవుడా?..లేక నాలో వున్న మరో నేనా?
పైకి అందరిలో ఒక్కడిగా
లోన నాకోసం నేను ప్రత్యేకంగా
ఎప్పుడూ నేను ఇద్దర్లా వుంటాను
ఉప్పుకప్పురంబు లాగా
లోనున్నవాడిని మీరెప్పుడూ చూడలేరు
వాడెప్పుడూ అవకాశాలకోసం కాచుక్కూచుంటాడు
దొరికిందంటే ఆక్టోపస్సే
అమాంతం చుట్టేస్తాడు
ఒక్కోసారి సిగ్గూ అభిమానం అన్ని వదిలేస్తాడు
అందరికీ కనిపించేది గోముఖవ్యాఘ్ర అమాయకత్వం
అందరి సింపతి కొట్టేయాలన్న తాపత్రయం
నేను ఒక్కడ్నీ సుఖంగా
స్వార్థంగా బ్రతకాలంటే
ఇద్దరుగా ద్విపాత్రాభినయం తప్పదా?

**- ప్రతాప వెంకట సుబ్బారాయుడు**

**"ఈ కవిత నా సొంతం..అనుసరణ కాని..అనుకరణ కాని కాదు..ప్రసారం కాలేదు"**


**చిరునామా:**
**ప్లాట్ నం:B-40**
**రోడ్ నం:4**
**జె జె నగర్**
**సైనిక్ పురిపోస్ట్**
**సికింద్రాబాద్**
**500 094**
**సెల్: 9393981918**